

# సిద్ధిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 19 నవంబర్ 2025 | పేజీలు : 10

## విద్యతోనే ప్రాంతాలు సర్వముఖ అభివృద్ధి




మిగతా 4లో





### ఘనంగా 53వ జిల్లాస్థాయి

# బాలల విజ్ఞాన ప్రదర్శన

సురేష్ కుమార్ శెట్కార్. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు.
నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని జుజాల్పూర్ లో ఈ తక్షల ప్రాంగణంలో 53వ జిల్లా స్థాయి బాల విద్యా వైజ్ఞానిక సదస్సు ప్రదర్శనలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఇఓ ఎస్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. నిర్వహించిన సదస్సులో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించేందుకు విద్యార్థులు సైన్స్ పట్ల శ్రద్ధ కనబరిచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో అగ్రగామిగా భారతదేశం నిలిచేందుకు విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో హైదరాబాద్ ఐఐటి ఏర్పాటు చేసేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామచంద్రాపురం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసి ఐఐటీని సాధించామని తెలిపారు. మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు.

మిగతా 2లో



### వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు

# కల్పించాలి

అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం తుది దశకు

ప్రసూతి మరియు శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు

మెదక్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

మెడికల్ కళాశాల, నిర్మాణం పూర్తి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 2లో



## అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి ద్వితీయ వార్షికోత్సవం

**అల్లాదుర్గం నవంబర్ 18 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన అల్లాదుర్గంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి హెూమం, అభిషేకం, విశేష పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు బాసన్న గారి బలరాం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి వార్షికోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 18: వైద్య విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అత్యంత నాణ్యత ప్రమాణాలతో క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణం చివరి దశలో ఉందని, ప్రసూతి, శిశు వైద్య విభాగాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణ పిల్లికోట్టాల్. మెడికల్ కళాశాల ,క్రిటికల్ కేర్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా మెడికల్ కళాశాలలో తరగతి గదులు, ల్యాబులు, డెమోరూమ్లు ,లైబ్రరీ లను పరిశీలించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.మెడికల్ విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని,ర్యాగింగ్ చట్టాలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఈ నెలలోనే రెండవ సంబీ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కావడం తో వారికి హాస్టల్ సదుపాయం, ప్రశాంత వాతావరణం లో తరగతులు,ప్రాక్టికల్స్, డెమో లు నిర్వహించి ఉన్నత వైద్య విద్యార్థులు గా తీర్చి దిద్దాలన్నారు. మెడికల్ కళాశాల లో ఏవైనా పెండింగ్ పనులుంటే వెంటనే పరిష్కరించలని అధికారులను ఆదేశించారు.నిర్మాణం చివరి దశలో ఉన్న క్రిటికల్ కేర్ సెంటర్ ను పరిశీలించారు. తొందరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావా లన్నారు. మాతా శిశు కేంద్రంలో రోగులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలో అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి శ్రీరామ్ , ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపర్డెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, వివిధ,ప్రొఫెసర్లు,, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా 53వ జిల్లా జిల్లాస్థాయి బాలల విజ్ఞాన ప్రదర్శన

**కల్హే ర్. 18. నవంబర్ ప్రజా జ్యోతి.** నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు, ఐటిఐ ఏటీసీ సెంటర్, మోడల్ డిగ్రీ కళాశాలలో పిజి సెంటర్ ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని మొట్టమొదటిసారిగా నారాయణఖేడ్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు కష్టపడి చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఉద్యోగ నియామకాల్లో అత్యధిక శాతం నారాయణఖేడ్ నుండి ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపీ ఎమ్మెల్యేల సహకారంతో నారాయణఖేడ్లో మొట్టమొదటిసారిగా జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో 700 వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించేందుకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విద్యార్థులకు మూడు రోజులపాటు నారాయణఖేడ్లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, వైజ్ఞానిక సదస్సుకు ఏర్పాటుచేసిన టీం సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలి




## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి)18 నవంబర్ : అన్ని సంక్షేమ వసతిగృహాల విద్యార్థినీ విద్యార్థుల శీతాకాలం చలి నుండి రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంక్షేమ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అన్ని సంక్షేమ శాఖాధికారులతో జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థుల శీతాకాలం చలి నుండి రక్షణగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శీతాకాలం చలి తీవ్రంగా ఉందని, ఇప్పటికే అన్ని సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు, బెడ్ షీట్స్, కార్పెట్స్, సరఫరా చేయడం జరిగిందని, ఉన్న సౌకర్యాలతో విద్యార్థులకు చలి నుండి రక్షణగాచర్యలు తీసుకుంటున్నామ న్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో బ్లాంకెట్స్ , అవసరమగు ప్రతిపాదనలు అందజేయాల ని సంక్షేమ అధికారులను ఆదేశించారు.విద్యార్థుల నాణ్యమైన మెనూ తయారు చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు, విద్యార్థుల నాణ్యమైన గుణాత్మక విద్య అందించే విధంగా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి , సంబంధిత గురుకుల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిర్మూలన కై విద్యార్థుల అవగాహన ర్యాలీ

**అల్లాదుర్గం..నవంబర్ 18 (ప్రజాజ్యోతి)** యువత డ్రగ్స్ బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి అన్నారు.డ్రగ్స్ నిర్మూలకై నషా ముక్త్ భారత్ లో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో , వివిధ శాఖల అధికారులు మంగళవారం డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. యాంటీ డ్రగ్స్ నినాదాలతో కాలేజీ నుండి ప్రధాన వీధుల గుండా స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువత , విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కారాదని, మాదకద్రవ్యాలు జీవితాలను చిన్న బిన్నం చేస్తాయని, డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో , ఆరోగ్యవంతమైన జీవన శైలి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, సిడిపిఒ, హెల్త్ ఆఫీసర్, అధ్యాపకులు నరసింహారెడ్డి, శ్యామ్ రావు, శివకుమార్ తో పాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన టేక్మాల్ ఎస్ఐ రాజేష్

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 18 :**

టేక్మాల్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. ఎస్సై రాజేష్ 30,000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఎస్సై రాజేష్ హసన్ మహ్మద్ పల్లి లో హార్వెస్టర్ మిషన్ కు సంబంధించిన టూల్స్ బ్యాటరీ దొంగతనం జరగడం వల్ల మిషన్ యజమాని స్టేషన్ కు వెళ్లి కంప్లేట్ ఇచ్చాడు. ఎస్సై రాజేష్




దొంగలను పట్టుకున్నాడు. దొంగలకు 50 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. నేను అడిగిన డబ్బులు ఇస్తే మిమ్మల్ని వదిలిపెడతానని లేదంటే మీ మీద కేసు ఫైల్ చేస్తానని బెదిరించాడు. వారికి వేరే గత్యంతరం లేక దఫాల వారీగా మొదటిసారిగా 20వేల రూపాయలు మంగళవారం రోజున 30 వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకొనే క్రమంలో కిలో మీటర్ మేర ఎస్ఐ రాజేష్ పారిపోతుండగా ఏసీబీ అధికారులు వెంబడించి అతని పట్టుకున్నారు. ఏసీబీకి చిక్కడంతో ప్రజలు ఇన్నాళ్లకు పీడ విరగడైందని సంతోషంతో టపాసులు కాల్చి ఆనందోత్సవాలతో సంబరాలు జరిపారు. ఎస్సై రాజేష్ బాధ్యతలో ఉండి ఎంతోమందిని పీడించాడని భగవంతుడి దయవల్ల ఏసీబీ అధికారులకు చిక్కాడని పేద బీద పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండా స్టేషన్ కి వెళ్ళిన వాళ్ళందరినీ మొదలు డబ్బులు ఇస్తేనే బాదితుని యొక్క కేసు గురించి మాట్లాడేవారని అక్కడున్న ప్రజలు అనుకున్నారు.

# మంచి విలువను కాపాడుకోవడం కల్వకుంట్ల కవిత నేర్చుకోవాలి

## ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 18:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కుమార్తె కల్వకుంట్ల కవిత,ప్రస్తుతం ఉన్న మంచి విలువను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని,కెసిఆర్ కడుపున పుట్టడం ఆమె అదృష్టమని మెదక్ జిల్లా నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, సోమవారం నాడు శివ్వంపేట లో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.ఇటీవల మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కల్వకుంట్ల కవిత,మాజీ మంత్రులు హరీష్ రావు,కేటీఆర్ ల పై అసత్యపు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని,ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని గొర్రె వెంకట్ రెడ్డి, హితువు పలికారు.ఇకముందు పదేపదే పిచ్చి పిచ్చి ఆరోపణలు హరీష్ రావు పై గాని కేటీఆర్ పై గాని చేసినట్లయితే ఇప్పటివరకు ఓపిక ఉన్న తెలంగాణ ప్రజలు కవిత పై తిరగబడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన హెచ్చరించారు.తెలంగాణ ప్రజల గుండెల్లో నిజాయితీగల హరీష్ రావు పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని,ప్రతినిత్యం తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం శ్రమించే వ్యక్తి హరీష్ రావు అని ఆయన అభిప్రాయపడ్డారు.హరీష్ రావు లాంటి ప్రజానాయకుడు లేకపోతే నేడు తెలంగాణ ప్రాంతంలో వాగులు,వంకలు నిండేవా,పచ్చని పొలాలు కనిపించేవా అని ఆయన అన్నారు,కల్వకుంట్ల కవిత, కుటుంబ సభ్యులపై ఇకనైనా అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, సూచించారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్,ఉప్పునూతల వెంకటేష్ గౌడ్,చిట్టబోయిన మహేందర్ యాదవ్, సత్యనారాయణ,పెంజర్ల నరసింహ,ప్రవీణ్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం





## యాక్సిడెంట్లు జరిగే అవకాశం
## పరిమితవేగంతో ప్రాణాలకు రక్షణ
## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్ముకొని రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడుతాయని, ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా మారి, ఉదయం 8.00 గంటల వరకూ రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని అన్నారు.వాహనాలకు లైట్లు వేసుకున్నా.. కొంత దూరంలో ఉన్న వాహనాలు కూడా దగ్గరకు వచ్చే వరకు కనిపించవని, వేగంగా ప్రయాణిస్తే యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. పరిమిత వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించుకునే అవకాశం ఉంటుందని, అధిక వేగంతో ప్రయాణిస్తూ.. సడన్ బ్రేక్ వేయడం వల్ల బోల్తా పడడం, ఇతర వాహనాలను ఢీకొట్టడం వంటి ప్రమాదాలు జరుగుతాయని, తక్కువ స్పీడ్‌లో ఉంటే ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని ఎస్పీ సూచించారు. చలికాలంలో వాహనాలు నడుపేటప్పుడు హెడ్‌లైట్లు, ఇండికేటర్లు తప్పనిసరిగా ఆన్‌లో ఉంచాలని, అత్యవసరమైతే తప్ప, రాత్రులలో, పొగమంచు తీవ్రంగా ఉన్న సమయాల్లో ప్రయాణాలు చేయకుండా ఉండాలని అన్నారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్, సెట్ బెల్ట్ ధరించవ లసిందిగా సూచించారు.ముఖ్యంగా రైతులు వరి ధాన్యం కుప్పలను రోడ్లపై ఆరబెట్ట కూడదని ఎస్పీ గారు హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదాలకు దారితీస్తుందని, రైతులు ధాన్యం కుప్పలను రహదారులపై పోవకుం డా, కల్లాలను లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని జిల్లా ఎస్పీ గారు వాహనదారు లకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని, దీనివల్ల ప్రమాదాలు జరిగితే సంబంధిత రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# విద్యతోనే ప్రాంతాలు సర్వముఖ అభివృద్ధి

## 53 వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన అద్భుతం ఎమ్మెల్యే ఎంపీ

**నారాయణఖేడ్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెనుకబడ్డ ప్రాంతంలో బాల సైంటిస్టులు ఎదగడానికి ముందడుగు లాగ ఈ ప్రాంత విద్యార్థులకు విద్యతోనే వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ మంగళవారం తెలిపారు. ఖేడ్ మండలం లోని జుజాల్పూర్ గ్రామ పరిధిలోని ఈ తక్షిల పాఠశాల ప్రాంగణం లో 53 వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఈ తక్షిల కరస్పాండెంట్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో అద్భుతం నిర్వహించారు. 13 వ జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే, ఎంపీ తెలిపారు.

ఏ దేశమైనా విద్య, ఆరోగ్యం, రక్షణ వంటి రంగాల్లో పురోగతి సాధించాలంటే శాస్త్ర సాంకేతిక రంగం ఎంత కీలకమైనదిగ ఉండాలన్నారు. నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి సైన్స్ అనేది ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం మరియు వారిలో సైన్స్ పట్ల, పరిశోధన, ఆవిష్కరణల పట్ల ఆసక్తి రేకిత్తింపజేసి తద్వారా దేశాన్ని స్వయం సమృద్ధి సాధించేలా చేయడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన దోహదపడుతుందన్నారు.

నేటి సమాజంలో ఎదురవుతున్న సామాజిక, పర్యావరణ సమస్యలకు సైన్స్ ఒక్కటే పరిష్కారమన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించడం జరుగుతున్నదని, ఎన్ సి ఈ ఆర్ టి న్యూఢిల్లీ వారు గత 45 సం?లుగా సైన్స్ గణిత, పర్యావరణ సంబంధిత అంశాల పరిజ్ఞానాన్ని ఇన్స్పైర్ – మనక్ ప్రదర్శనల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నారన్నారు.

సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఈనెల 18,19 మరియు 20 తేదీలలో బాలవైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన ను ఈ తక్షిల నారాయణఖేడ్ పాఠశాల లో 7 విభాగాలలో నిర్వహించడం అద్భుతం అన్నారు.

సుస్థిర వ్యవసాయం, వ్యవసాయం లో సాంకేతకత ద్వారా అధిక దిగుబడుల సాధన,

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం, నిత్యజీవిత వ్యర్థాలను పునర్వినియోగపరుచుట వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయన%శీ% అన్నారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్ ద్వారా ఇంధన తయారీ, హరితశక్తి – పునరుత్పాదక శక్తి, పర్యావరణ పరిరక్షణకై మొక్కల పెంపకం, వాతావరణ సమతౌల్యం కాపాడుట, అభివృద్ధి చెందిన, చెందుతున్న సాంకేతికత,ఎ ఐ ,చాట్ జి పి టి వంటి ఆధునిక సాంకేతికత ద్వారా విద్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను పెంపొందించుటకు, వినోద భరితమైన గణిత నమూనాలు, అబాకస్, వేదగణిత పద్ధతుల ద్వారా గణితాన్ని సులభతరం చేయడం, గణితాన్ని నిత్యజీవితానికి అన్వయించడం తో ఆరోగ్యం పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ౧ వ్యాయామం, యోగా, ఆహారశైలి ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం, నీటి సంరక్షణ నిర్వహణ, వాటర్షెడ్, ఇంకుడుగుంతల ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, ఆవిష్కరణలు మంచి ఫలితాలు ఇష్టయాన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి, జిల్లా విద్యాశాఖ పాత్ర, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి అన్ని సైన్స్, గణిత పరికరాలతో జిల్లా వైజ్ఞానిక కేంద్రము పక్రమ నిర్వహణ జిల్లా లోని మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలల్లో అన్ని రకాల సైన్స్ పరికరాలు లభ్యం కాకపోవడం వల్ల విద్యార్థులు ప్రయోగాలు చేయడానికి అనువుగా సంచార వైజ్ఞాన ప్రయోగ శాల ఏర్పాటు, సక్రమ నిర్వహణ. విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొంచించ దానికి ఇప్పటి వరకు 52 వైజ్ఞానిక ప్రదర్శనలు, ఇన్స్పైర్ మనక్ ( 12 ఉపాధ్యాయుల టి ఎల్ యంల ప్రదర్శనలు నిర్వహించడం జరిగినదన్నారు.

2024 సంవత్సరములో ఇన్స్పైర్ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో జిల్లా నుండి 9 ప్రాజెక్టులు పాల్గొనగా 4 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ విభాగం లో మన నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన ఎ. వినయ్కుమార్ రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయికి ఎంపిక వడం గర్వకారణంఅన్నారు.ఇటీవల జెడ్ పి హెచ్ ఎస్ ఇస్నాపూర్ విద్యార్థులు పాములు వంటి క్రిమికీటకాల నుండి రైతులు కాపాడుకోవడానికి ఉతకక్రను మార్గదర్శకులు భాస్కర్ దేశ్ సహాయంతో రూపొందించడం. ఇది జాతీయ స్థాయికి ఎంపికవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చెంద్రశేఖర్, ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమహారతి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, డి సి ఈ బి నింబద్రి,ఎం ఈ ఓ విశ్వనాథ్,ఆయా పాఠశాల విద్యార్థులు, విద్యార్థినిలు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు 'డ్రగ్స్ నిరోధం' పై అవగాహన



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని చింతకుంట, నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు(యాంటీ డ్రగ్స్ అవేర్నెస్) డ్రగ్స్ నిరోధం పై అవగాహన సదస్సు నిర్వహించారు. నర్సాపూర్ ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు దెబ్బతింటుందని, కేసులతో ఇబ్బందులు పడడమే కాక, ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చిన, విక్రయిస్తున్నట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టిడిఎఫ్ ఎస్సై ఎక్సైజ్ ఎస్సై బాలయ్య, రాఘవేందర్ రావు, అరుణ, అజీత్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఫుట్బాల్ పోటీలకు ఎన్నికైన అక్షయ్ రతన్ బన్ను

**రామాయంపేట యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ లో శిక్షణ,,,,,,**

**8 సంవత్సరాలుగా జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ బన్ను,,,,,**

**ఎస్ జి ఎఫ్ అండర్ 17 లో జిల్లా మరి రాష్ట్రస్థాయిలో సత్తా చూపాడు,,,**

**, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి పేట నుండి ఎన్నికైన క్రీడాకారుడు,,,**

**ప్రజా జ్యోతి రామాయంపేట నవంబర్ 18**

గత పది సంవత్సరాలుగా ఫుట్బాల్ క్రీడకు స్థానిక యువజ్యోతి ఫుట్బాల్ అకాడమీ అనేకమంది క్రీడాకారులకు ఉచితంగానే శిక్షణ ఇస్తూ జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో అనేక మంది క్రీడాకారులకు సోపానాలు వేసింది ఇందులో భాగంగానే జాతీయ స్థాయికి గత చాలా క్రితం అండర్ 14 అండర్ 12 జాతీయ ప్రోబబ్బిల్స్ అకాడమీకి చెందిన కైరం కొండ శరత్చంద్ర బుల్లెట్ రెండుసార్లు జాతీయస్థాయిలో పాల్గొని అది చిన్నవయసులో ఢిల్లీ అస్సాం రాష్ట్రాలలో జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడను ఆడడం జరిగిందని సత్యనారాయణ తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర క్రీడా పాఠశాలలో శిక్షణ పొందుతున్నాడు అని తెలిపారు



అండర్ 17 ఫుట్బాల్ క్రీడలో అక్షరతన్ రాష్ట్ర స్థాయిలో రెండుసార్లు ఎన్నిక కావడంతో పాటు ఫుట్బాల్ అసోసియేషన్ ఫుట్బాల్ క్రీడలు ఆడడం జరిగింది 2025 స్కూల్ ఫెడరేషన్ ఫుట్బాల్ క్రీడలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎన్నికై నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎన్నిక కావడం జరిగింది 9 సంవత్సరాలుగా ఫుట్బాలును అనేక టోర్నమెంట్లలో పాల్గొన్న అక్షరతన్ జాతీయ స్థాయికి ఎన్నిక కావడం పట్ల ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు సహకారంతోనే ఈ క్రీడా కొనసాగుతున్నదని సత్యనారాయణ తెలిపారు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బి నాగరాజు కు సత్య నారాయణ దా న్యా వా దా లు తె లి పా డు.



## వానర మూకతో హడలెత్తిపోతున్న రైతన్న

**అందోలు, నవంబర్18, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం ఎన్ హెచ్ 161 పై అన్నాసాగర్ నుండి దానం పల్లి వరకు చెరువు కట్టపై పెరిగిన కోతుల బెడదతో రైతన్నలు, వాహనదారులు హడలిపోతున్నారు. జాతీయ రహదారి పక్కన నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలంలో రైతులు తమ పంటను కుప్పలుగా పోసి ఉంచగా వానరమూక వందల సంఖ్యలో మిడతల దండువలె వరికుప్పలపై వాలి ధాన్యాన్ని అదేపనిగా తింటున్నాయని రైతులు వాపోతున్నారు. ఎంత బెదిరించినా ఇటు నుంచి వెళ్లడం లేదు. పెద్ద పెద్ద శబ్దాలు చేసినా ప్రయోజనం ఉండటం లేదు. వాటి సమూహాన్ని చెదరగొట్టేందుకు ప్రయత్నిస్తే తిరగబడుతున్నాయి. పంట నష్టపోతున్నా మేము అటువైపు వెళ్లే సాహసం చేయలేకపోతున్నాం. బైకులపై వెళుతున్న వాహనదారులు కవర్లలో ఏదైనా పట్టుకొని వెళుతుంటే వెంబడిస్తున్నాయి. ఈ కారణంతో బైక్ లపై వెళుతున్న వారు అదుపుతప్పి కింద పడుతున్నారని, ఈ సమస్యను సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించి, వెంటనే స్పందించి వానర మూకను బంధించి, అటవీ ప్రాంతంలో వదిలేయాలని కోరుతున్నారు.

## గ్రామీణస్థాయి ఆటగాళ్లలో ఉన్న నైపుణ్యాలు వెలికితీసేందుకు కృషి



**జహీరాబాద్, నవంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్**
గ్రామీణ స్థాయి ఆటగాళ్లలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు త్వరలో మరిన్ని టోర్నమెంట్లో నిర్వహిస్తామని రోజు రోజుకు విపరితమైన పని ఒత్తిడి వల్ల యువకులు క్రీడలకు దూరమవుతున్నారని జయరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాక్సుద్ అలీ అన్నారు. సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది న్యాల్కల్ మండలంలోని హోద్నూర్ గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న హోద్నూర్ గ్రామ వాలీబాల్ లీగ్ 1 పోటీలు అట్టహాసంగా ముగిశాయి. టౌర్ని ముగింపులో ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు శ్రీధర్ మహరాజ్, సీనియర్ నాయకులు మాక్సుద్ అలీ హాజరయ్యారు. టౌర్ని ఫైనల్ పోటీ టీం మస్తాన్ జైన్ మరియు జైపాల్ రెడ్డి జట్ల మధ్య జరిగిన పోటీల్లో టీం మస్తాన్ జట్టు విజేత నిలిచింది. టౌర్ని యువజన కాంగ్రెస్ మండల నాయకులు మీర్ జాహిరుద్దీన్ మూర్తుజ, జిషన్ పటేల్ పర్యవేక్షణలో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో యువజన కాంగ్రెస్ పటిష్టత కోసం అందరి సమన్వయంతో ముందుకు సాగి ఏకతాటిపై తీసుకొచ్చేందుకు కృషి చెస్తమని అన్నారు. కార్యక్రమంలో మీర్ రియజుద్దీన్, మీర్ సమియుద్దీన్ అలీ, అబ్దుల్ శుకుర్, ఇలియస్ పటేల్, వసంత్ కుమార్, మణిక్ రెడ్డి, స్వామి దాస్, గున్ రెడ్డి, సంగారెడ్డి, అబు బక్కర్, రాజు, ఆసీఫ్, నర్సింలు, నజ్జు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ దోహదం మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్



**కొల్చారం:** నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ దోహదం చేస్తుందని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. మంగళవారం ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మెదక్ సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సెలు, పోలీసు సిబ్బంది రంగంపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పోలీసు సిబ్బంది, అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధృవ పత్రాలు లేని వాహనాలను గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామస్తుల ఉద్దేశించి మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడారు. గ్రామాల్లో సురక్షితమైన భద్రతను కల్పించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనాలను తనిఖీ చేయడంతో పాటు ఎలాంటి ఆధారాలు లేకుండా గ్రామంలో ఉన్న నూతన వ్యక్తుల సమాచారాన్ని సేకరించడం, గ్రామస్తులకు పోలీసు ఆధ్వర్యంలో అందుతున్న సేవలను వివరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం, సైబర్ క్రైమ్ వల్ల ప్రజలు మోసపోతున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోకుండా చూడడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరం జరిగినప్పుడు ఆధారాలు సేకరించడంలో నిందితులను పట్టుకోవడం లో సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పాటునంది స్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ జార్జ్, అల్లాదుర్గం సీఐ రేణుక, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్, పాపన్నపేట సి పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ మెదక్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్సె మెదక్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు, ఎ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 10 సంవత్సరాల నుండి వాహనాలు తనిఖీ చేయని పోలీస్ సిబ్బంది

### సూచిక బోర్డులు తక్కువ. వెంచర్ బోర్డులో ఎక్కువ...

### మండలానికి మన్సన్పల్లి మారుమూల గ్రామమైనందుకా?

### మన్సాన్పల్లి గ్రామం అంటే పోలీసు అధికారులకు చిన్న చూపా?



**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండల కేంద్రానికి గల మారుమూల గ్రామం అయినటువంటి మన్సన్పల్లి గ్రామాన్ని పోలీసు సిబ్బంది గత 10 నుండి 15 సంవత్సరాల నుండి వాహనాలను తనిఖీ చేయకుండా నిరంతరం మోమిన్ పెట్, వికారాబాద్ నుండి శంకర్పల్లి వైపు ఎర్రమట్టి వెళ్తున్నా




వాహనాలు, మూమెంట్ నుండి శంకర్పల్లి వెళ్లే ప్రధాన రహదారి గుంతల భయం అవడంతో ఆక్సిడెంట్లకు గురై చాలామంది మరణించడం జరిగింది. ఏదేమైనా మారుమూల గ్రామమైన మనసాన్పల్లి గ్రామ గేటు వద్ద సూచిక బోర్డులో కన్నా ఎక్కువ వెంచర్ బోర్డులు ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ప్రైవేటు వెంచర్ల బోర్డులు తొలగించి వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన వెంచర్ల బోర్డులను తొలగించాలని గ్రామస్తులు కోరారు. సంబంధిత పోలీసు అధికారులు ఇకనైనా స్పందించి వాహనాలు తనిఖీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గ్రామీణ వాస్తవ స్థితిగతులపై అవగాహన చేస్తున్న విద్యార్థులు

### గ్రామం మ్యాప్ వేసి రైతులకు,గ్రామస్తులకు ప్రదరించారు



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 18** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గోమారం గ్రామంలో బిఎస్ సీ అగ్రికల్చర్ చదువుతున్న సుచిత్ర లయోలా కాలేజీ విద్యార్థులు కృషి విజ్ఞాన్ ఏకలవ్య తునికి సైంటిస్ట్ శ్రీనివాస్, ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామాలలో నాలుగు నెలల పాటు ఉంటూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. విధానాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులను వంటి అంశాలను సర్వేలు నిర్వహించి, గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ మోడళు ,,ప్రాజెక్టులు రూపొందించారు. వీటిలో డ్రైనేజ్ వ్యవస్థ,రహదారులు,నీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ అభివృద్ధి, వ్యర్థ నిర్వహణ మొదలైన అంశాలను ప్రతిపాదించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను మోడళ్ల రూపంలో ప్రదర్శించి,గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే మార్గాలను వివరించారు. ఈ విద్యార్థులు లావణ్య,నికిత,వందన,జ్యోతిక, ఝాన్సీ,లావణ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# పత్తి రైతు పరేషాన్...

- భారీ వర్షాలతో ఎకరాకు 4-6 క్వింటాళ్లకు మించని దిగబడి
- వచ్చిన కాడికి అమ్ముదామంటే కాటన్ మిల్లర్ల స్ట్రైక్.. - చేసేదేమీ లేక రవాణా ఖర్చులు మీద వేసుకుని తిరిగి వెళుతున్న రైతులు
- కపాస్ కిసాన్ ఆప్ పై కనీస అవగాహన లేక ప్రైవేటుగా అమ్మేందుకే రైతుల మొగ్గు
- పెరిగిన పెట్టుబడి ఖర్చులతో పత్తిరైతు అప్పుల పాలు



అందోలు, నవంబర్18, (ప్రజాజ్యోతి): వాణిజ్య పంటల్లో రారాజుగా.. మాగానుల్లో సిరులు కురిపిస్తూ తెల్ల బంగారంగా పేరుగాంచిన పత్తి ఈసారి రైతును నిండా ముంచిది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేతికొచ్చిన పత్తి పంట తడిసి నాణ్యత తగ్గింది. వచ్చిన కాడికి అమ్ముదామంటే కాటన్ జిన్నింగ్ మిల్లర్లు రెండు రోజులుగా స్ట్రైక్ చేస్తుండడంతో పత్తి రైతులు పరేషాన్ లో ఉన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులతో నాణ్యతలేని విత్తనాలతో ఇబ్బంది పడుతున్న రైతన్న నడ్డిపై కాటన్ కంపెనీలు పత్తి కొనక స్ట్రైక్ చేస్తుండడంతో మరో పిడుగు పడినట్లయింది. పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగి భారీ వర్షాలకు రైతులు అధిక మొత్తంలో నష్టపోయారు. వచ్చిన దిగుబడి అయినా అమ్ముకుందామంటే సరైన ధర రావడంలేదని, పెట్టుబడి కూడా రాక చేసిన అప్పులు తీర్చేది ఎట్లా అంటూ వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి మద్దతు ధర పెంచాలని, స్లాట్ బుక్ తో సంబంధం లేకుండా.. ఎల్1, ఎల్2, ఎల్3 విధానాలను పక్కనపెట్టి సమీపంలోని మిల్లుల్లో దెబ్బతిన్న పత్తి పంట కూడా మంచి రేటుకు కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.

**రైతు పాపయ్య: ఎకరాకు 2-3 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది**

ఎర్రారం శివారులో ఉన్న వైభవ్ మురుగ ఆగ్రోటెక్ ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్ ముందర తాను తెచ్చిన పత్తి ఆటోతో నిలిచి ఉన్న రైతును ప్రజాజ్యోతి రిపోర్టర్ మందలించగా తాము కొల్చారం మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన రైతు పాపయ్యనని, తాను పండించిన పత్తి పంటను సుమారు 20 కి.మీ దూరం నుండి ఆటోలో తీసుకు వచ్చినట్లు తెలిపారు. తనకున్న 3ఎకాల భూమిలో ఈ సారి అధిక వర్షాల కారణంగా సుమారు 8 క్వింటాళ్ల పత్తి దిగుబడి మాత్రమే వచ్చిందని, ఆ పంటను అమ్ముకోవడానికి కంపెనీకి రాగా కంపెనీ గేటు మూసి వేసి ఉందని, లోనికి రానివ్వడం లేదన్నారు. కంపెనీ వాళ్లు స్ట్రైక్ చేస్తున్న విషయం తమకు తెలియదని, పంట అమ్ముకుండా తిరిగి ఇంటికి తీసుకువెళ్లి మరోసారి తీసుకురావాలంటే రవాణా చార్జీలు రెట్టింపు అవుతాయని బాధపడ్డాడు. ప్రైవేటుగా అమ్మడం ఎందుకు సీసీఐకి అమ్మడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన రేటు లభిస్తుంది కదా అని ప్రశ్నించగా రైతు మరోమారు స్పందిస్తూ 'అదేదో యాప్ లో బుక్ చేయాలంట నేను చదువుకోలేదు నాకు ఎట్లా తెలుస్తది. మాకు అధికారులు ఎవరూ ఈ విషయం గురించి చెప్పలేరు. అందుకే వేయి రూపాయలు తక్కువ అయినా ప్రైవేట్ లో అమ్ముకుందామని కంపెనీకి వచ్చానని ఇక్కడికి వచ్చాక కంపెనీ మూసివేసి ఉండడంతో నిరాశగా వెనుతిరిగి వెళుతున్నట్లు వాపోయారు'.





# ఇరుకు రోడ్లతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

- పిచ్చి పొదల్లో సూచిక బోర్డులు.
- పట్టించుకోని సంబంధిత పోలీస్ అధికారులు.
- మూలమలుపులో సూచిక బోర్డులు కరువు.
- నాలుగు కిలోమీటర్లు 16 మలుపులు.
- హారం కొట్టడం మరిస్తే అంతే పరిస్థితి.
- తేర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే రహదారిలో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.
- తెర్పోల్ గ్రామంలో రోడ్డుపై రాళ్లు పెట్టి వాహనదారులను ఇబ్బంది పెడుతున్న గ్రామస్తులు.




కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండల కేంద్రానికి వెళ్లే తేర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే రహదారి పిచ్చి%జ%మొక్కలతో పూర్తిగా మూసుకుపోయింది. సింగిల్ రోడ్ కావడంతో పిచ్చి మొక్కలు పెరగడంతో మర్పిపోయే వాహనాలు రాకపోకలకు ఇబ్బందికి గురవుతు న్నాయి. నాలుగు కిలోమీటర్లు 16 మలుపులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న సంబంధిత అధికారులు. ఉన్న సూచిక బోర్డులు ముళ్లపదల్లో దాగి ఉన్న సూచిక బోర్డులు మూలమలుపులో కరువైన సుచిక బోర్డులు. హారన్ కొట్టడం మరిస్తే అంతే పరిస్థితి కొండాపూర్ మండల కేంద్రం కావడంతో అవసరాలకు మండలానికి తాసిల్దార్ ఎంపీడీవో విద్యాశాఖ వైద్యశాఖకు వెళ్లాల్సిన బాధితులు రోడ్డుపై వెళ్లేందుకు నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెర్పోల్ గ్రామంలో రోడ్డు కబ్జా చేస్తున్న గ్రామస్తులు. రెండు రోజుల్లో రోడ్డు సమస్య పరిష్కారం చేస్తా అంటున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి. కొట్టుకపోయిన కొండాపూర్ పెద్దవాగు రోడ్డు పై ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? గత నెలల్లో కురిసిన అకాడ వర్షాల వల్ల కొండాపూర్ పెద్దవాగు అలుగు ఎలడంతో తెర్పోల్ నుండి కొండాపూర్ వెళ్లే కల్వర్టు కొట్టుకపోయి కంకర, సిమెంట్ తెలుక పోయింది. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే బ్రిడ్జ్ మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలు సంబంధిత పోలీస్ సిబ్బంది, ఆర్ అండ్ బి,పంచాయితీ శాఖ అధికారులు తగు చర్యలు గ్రామస్తులు రోడ్డుపై వెళ్లే వాహనదారులు కోరుతున్నారు.

# హోతి(కె) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నీటి సరఫరా, ఇతర సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో హౌసింగ్ పీడీ కి వినతి
- హోతి( కే ) డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు తక్షణమే నీటి సరఫరా చేయాలి
- ఈ వారంలో నీటి సరఫరా చేయకుంటే ఆందోళన ఉధృతం
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మున్సిపల్ డిపార్ట్ మెంట్ కు అప్పజెప్పాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు
- సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన హౌసింగ్ పీడీ
- రెండు రోజుల్లో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శిస్తామన్న పీడీ



జహీరాబాద్,నవంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ సమీప పరిధిలో హోతి(కె) డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ కు ఇప్పటి వరకు నీటి సరఫరా పూర్తిస్థాయిలో చేయకపోవడం, వీధిదీపాలు వెలగక ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజానీ కాన్నీ సమీకరించి ఆందోళనలను ఉధృతం చేస్తామని, ఇప్పటికీ అధికారుల చుట్టూ అనేక సార్లు తిరిగి విన్నవించిన పరిష్కారం కాలేదని, పిడి హామీ ప్రకారమైన సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఆందంగా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.జయ రాజు అన్నారు. మంగళవారం ఈ సమస్య పరిష్కారానికి సంగారెడ్డి లోని హౌసింగ్ కార్పొరేషన్ పిడి కి కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జి. జయ రాజు మాట్లాడుతూ మందలాది కుటుంబాలు ఇప్పటికే డబల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి ప్రవేశాలు జరిగాయని వారికి కనీస నీటి సరఫరా పూర్తి స్థాయిలో చేయకపోవడం దారుణమని నీటి సరఫరా చేయకుండా ప్రజానీకం ఏ రకంగా అక్కడ నివాసాలు ఉంటారో ప్రభుత్వానికి అధికారులకు తెలియాలని ఇప్పటికే అనేక సార్లు విన్నవించిన పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. ఈ రకమైన వైఖరి అధికారులు అవలంబించడం సరైనది కాదని తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ వారంలోగా ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని అన్నారు. స్పందించిన పిడి రెండు రోజుల్లో స్వయంగా తామే పర్యటన చేస్తామని వెంటనే సమస్య పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పాటు సంబంధిత అధికారులకు ఫోన్లో సంప్రదించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్, నాయకులు సంతోష్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు నిర్మల స్వప్న, సోనీ తదితరులు పాల్గొన్నారు.